విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 17 మార్చి 2024 8 పేజీలు

జగన్ టీం సిద్ధం..

మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు

గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జునరెడ్డి

ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి

దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి

సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగు నాగార్జున

- విధేయతకే పట్టం
- ఇద్దరు కొత్త ముఖాలు
- ఆరుగురు పాతవారే
- బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకున్న వైసీపీ శ్రేణులు
- ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి
- అసంతృప్తి వాదులకు ముందుగానే బుజ్జగింపు
- నల్గురు అభ్యర్థులు అటు ఇటు మార్పు

యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్

కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్

కొండేపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్

ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను ఆ పార్టీ అధిష్టానం శనివారం ఇడుపులపాయలో ప్రకటించారు. ఎన్నికలకు మా టీం సిద్ధం అంటూ జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలతో పాటు ఒంగోలు పార్లమెంట్ స్థానానికి అభ్యర్థులను ప్రకటించారు. వీరిని గమనిస్తే పార్టీ విధేయతకే పట్టం కట్టారు. మొట్టమొదటి సారిగా యర్రగొండపాలెం నుంచి బరిలో దిగుతున్న తాడిపత్రి చంద్రశేఖర్, కనిగిరి నియోజకవర్గం నుంచి బరిలో దిగుతున్న దద్దాల నారాయణ యాదవ్ మొట్టమొదటి సారిగా ఎమ్మెల్యేలుగా పోటీ చేసేందుకు జగన్మోహన్‌రెడ్డి అవకాశం కల్పించారు. సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి మరోసారి ఒంగోలు నుంచి బరిలో దిగుతుండగా మార్కాపురం ఎమ్మెల్యే గిద్దలూరుకు గిద్దలూరు ఎమ్మెల్యే మార్కాపురంకు మార్చారు. యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్‌ను కొండేపి నియోజకవర్గానికి, బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం ఎమ్మెల్యే, మంత్రి మేరుగు నాగార్జునను సంతనూతలపాడు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా నియమించారు. దర్శికి మిగతా 2 లో ...

టీడీపీ తీర్థం పుచ్చుకున్న
మాగుంట కుటుంబం

వైసీపీ నేతలు చేరిక.. వాహనాలతో భారీ ర్యాలీ
మాగుంట రాకతో జిల్లాలో క్లీన్ స్వీప్ చేస్తామన్న చంద్రబాబు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : వైసీపీకి చెందిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి శనివారం తాడేపల్లిలోని చంద్రబాబు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనతో పాటు ఆయన కుమారుడు రాఘవరెడ్డి, నిఖిల్ పార్టీలో చేరారు. శనివారం మధ్యాహ్నం ఒంగోలు నుంచి 500లకు పైగా వాహనాలతో భారీ ర్యాలీగా తాడేపల్లి వెళ్లారు. మాగుంటతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నేతలు, నాయకులు, మాగుంట అభిమానులు పెద్ద ఎత్తున తాడేపల్లి చేరుకొని చంద్రబాబు సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ జిల్లాలో మాగుంట శ్రీనివాసరెడ్డి ప్రజాదరణ కలిగిన నాయకుడని, మాగుంట టీడీపీలో చేరడంతో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలను క్లీన్ స్వీప్ చేస్తామని తెలిపారు. జిల్లాలో మాగుంట కుటుంబానికి మంచి పేరు ఉందని, మాగుంట కుటుంబీకులు తెలుగుదేశం పార్టీలో చేరడం మిగతా 2 లో ...

'పేస్' వార్షికోత్సవ వేడుకలు వివరాలు 2 లో

ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకోవచ్చు.. వివరాలు 3 లో

ప్రజాగళం సభ విజయవంతం చేయాలి వివరాలు 4 లో

ఇండియా కూటమిని గెలిపించాలి వివరాలు 8 లో

పొట్టి శ్రీరాములు ఆదర్శనీయులు

కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర - బాపట్ల : నేటి యువత పొట్టి శ్రీరాములను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. పొట్టి శ్రీరాములు 124వ జయంతి కార్యక్రమం శనివారం జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. తెలుగు జాతి కొరకు ప్రాణాలు అర్పించిన మహనీయులు పొట్టి శ్రీరాములని జిల్లా కలెక్టర్ మిగతా 2 లో ...

బాపట్ల జిల్లా వైసీపీ అసెంబ్లీ అభ్యర్థులు వీరే..

కోన రఘుపతి -బాపట్ల

డాక్టర్ ఈవూరు గణేశ్ - రేపల్లె

వరికూటి అశోక్‌బాబు - వేమూరు

కరణం వెంకటేష్ - చీరాల

పానెం హనిమిరెడ్డి -అద్దంకి

యడం బాలాజీ -పర్చూరు

నందిగం సురేష్ -ఎంపీ అభ్యర్థి

- ఆరు అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల ప్రకటన
- ఇంచార్జీలకే టికెట్ కేటాయింపు
- బాపట్ల అసెంబ్లీ నుంచి మూడోసారి బరిలో సిట్టింగ్ ఎమ్మెల్యే కోన రఘుపతి
- లోక్‌సభకు సిట్టింగ్ ఎంపీ నందిగం సురేష్ మరోసారి బరిలోకి..

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : వై నాట్ 175 అనే నినాదంతో దూకుడుగా ఉన్న వైసీపీ అసెంబ్లీ అభ్యర్థులను శనివారం అధికారికంగా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే రోజే వైసీపీ అసెంబ్లీ అభ్యర్థులను ఖరారు చేశారు. ఇడుపలపాయలోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద నివాళులర్పించిన సీఎం జగన్ అనంతరం వైసీపీ అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. బాపట్ల జిల్లాలో ఆరు అసెంబ్లీ స్థానాలకు ఎంపీ స్థానానికి అభ్యర్థుల పేర్లు ప్రకటించారు.

ఆయా నియోజకవర్గాల్లో ఇంచార్జీలుగా నియమించిన వారికే టికెట్‌ను ఖరారు చేస్తూ ప్రకటన చేశారు. జిల్లాలో బాపట్ల మినహా మిగిలిన ఐదు స్థానాల్లో వైసీపీ కొత్త అభ్యర్థులను బరిలోకి దించింది. బాపట్లలో సిట్టింగ్ ఎమ్మెల్యే కోన రఘుపతిని మిగతా 2 లో ...

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : పొట్టి శ్రీరాములు జయంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉప్పుగుండూరు గ్రామంలోని పార్కు వద్దనున్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు కొంజేటి వెంకట సురేష్ బాబు, మోటుమర్రి నాగేశ్వరరావు, అమరా వేణు, దేసు రవి సుధాకర్, పులకణం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం గ్రామస్తులు వైసీపీ తీర్థం

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలం ముల్లపాడు పంచాయతీలోని వెంకటాపురం గ్రామంలో దాదాపు 60 కుటుంబాలు టిడిపి నుండి వైసీపీలో చేరడం జరిగింది. వీరందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కేపీ నాగార్జునరెడ్డి. పార్టీలో చేరిన వారిలో వరుసగా మద్దిరాల రంగ స్వామి, ఆదిరాజు, రాజశేఖర్, బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు, మద్దిరాల బ్రహ్మయ్య, పుల్లయ్య,, కమ్మనేతుల రామ్మోహన్, ఎర్రన్న, చిన్న వెంకటేశ్వర్లు, పెద్ద వెంకటేశ్వర్లు, వీరారెడ్డి, బాలరాజు, సిరన్న, పెద్ద వీరయ్య, నడిపి వీరయ్య, భాస్కరు శ్రీను, కండే సీను భూతయ, బాల రంగయ్య, వెంకటేశ్వర్లు, శీను, నాగేంద్ర, మధు రంగయ్య, చిన్న రంగయ్య, కృష్ణ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీ వంశీధర్‌రెడ్డి, ఎక్స్ సర్పంచ్ కలువ సుబ్బారావు, బొర్రా కృష్ణారెడ్డి, రంగారెడ్డి, శేఖర్‌రెడ్డి, చక్కెర శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.

వైసీపీ దుష్ట పాలనకు అంతం

విశాలాంధ్ర-కనిగిరి : వైసిపి దుష్ట పాలనతో రాష్ట్ర ప్రజలకు విముక్తి లభించిందని, వైకాపా అరాచకాలు ఇక సాగవని, ప్రజలు అందరూ ధైర్యంగా బయటకు రావాలని ఎస్సీ సెల్ బుల్ల బాల బాబు నాయకులు పిలుపునిచ్చారు. శనివారం ఎలక్షన్ కోడ్ వచ్చిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు అమరావతి మైదానంలో బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో పలువురు తెదేపా నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని శ్రీనివాస్‌రెడ్డి, షేక్ ఫిరోజ్, తమ్మినేని వెంకటరెడ్డి, సాని కొమ్ము తిరుపతిరెడ్డి, చిరంజీవి, రాచమల్ల శ్రీనివాస రెడ్డి, షేక్ అహ్మద్ గుడిపాటి ఖాదర్, పెన్నా వెంకటేశ్వర్లు, మాలపాటి ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ రాజేంద్రకు శుభాకాంక్షలు.

విశాలాంధ్ర-వెలిగండ్ల : విద్యను ఆయుధంగా చేసుకుని పేద విద్యార్థులకు నిరంతరం వారి బాధ్యతను గుర్తుచేస్తూ విద్యార్థి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో కృషివలుడు లెక్చరర్ గూడూరి రాజేంద్రన్న పదోన్నతి పొంది ప్రిన్సిపల్‌గా నెల్లూరు జిల్లా మర్రిపూడికి వెళ్లడంపై కనిగిరి నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షులు తాతపూడి సురేష్ బాబు శనివారం శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు రోజుల్లో కూడా విద్యార్థులకు మార్గదర్శిగా ఉంటూ విద్యార్థిని విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఆయన ఆకాంక్షించారు.

దుష్ట పాలన నుండి ప్రజలకు విముక్తి



విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఎన్నికల కోడ్ అమలు సందర్భంగా గడిచిన 5 సంవత్సరాల దుష్టపాలన నుండి విముక్తి లభించిందని, ఈ వైకాపా అరాచకాలు ఇక సాగవని, ప్రజలు అందరూ ధైర్యంగా బయటకు రావాలని యర్రగొండపాలెం మండల టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు చేకూరి సుబ్బారావు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో ఎక్కడ సంక్షేమం, అభివృద్ధి లేకుండా రాష్ట్రాన్ని రావణకాండగా తయారుచేసిన జగన్ రెడ్డి అరాచకాలకు నేటితో తెరపడిందని, రేపటి నుండి మంచి రోజులు వస్తున్నాయని, రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎవరు ఊహించని రీతిలో అధికారంలోకి రాబోతుందని తెలిపారు. యర్రగొండపాలెం మండలం తెలుగుదేశం పార్టీ జనసేన, బిజెపి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'పేస్' వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ఒంగోలు: స్థానిక పేస్ఇంజనీరింగ్ కాలేజీలో 16వ వార్షికోత్సవ వేడుకలు విద్యార్థినీ విద్యార్థుల మధ్య ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రకాష్ రాజశేఖర్ హెడ్ స్టార్- ఫ్రెషర్ ప్రోగ్రాం- హెచ్ సి ఎల్ కంపెనీ, చెన్నై, హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఐటీ రంగంలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి కావలసిన స్కిల్స్ గురించి క్లుప్తంగా వివరించినారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ 2008లో కేవలం 240 మంది విద్యార్థులతో ఇంజనీరింగ్ కాలేజ్‌ని ప్రారంభించామని కానీ నేడు 6,500 మంది విద్యార్థులకు విద్యా నిలయంగా మారి ప్రకాశం జిల్లాలో ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నదని దీనికి కారణం తమ విద్యా సంస్థ అందిస్తున్న ఉత్తమ విద్యా ప్రమాణాలు, నాణ్యమైన విద్యా బోధన అత్యధిక జీతంతో ప్లేస్మెంట్స్ కల్పిస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి మాట్లాడుతూ సంస్థ సాధించిన విజయాలు గురించి వివరిస్తూ మరియు విద్యా నివేదికను అందించారు, అలాగే ప్రతి విద్యార్థి స్కిల్స్ అభివృద్ధి చేసుకొని కంపెనీలకు అనుగుణంగా టెక్నాలజీ నేర్చుకొని మంచి జీతాలతో ఉద్యోగాలు సంపాదించి మీ తల్లిదండ్రులకు కాలేజీకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని మరియు విద్యార్థులు ఉషారైన దాన్సులతో స్టెప్పులతో , స్కిట్స్ తో మరియు కామెడీ సీన్లతో పాటలతో ఉరోతులూగించారు. ఈ కార్యక్రమం అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు, ఉత్తమ అధ్యాపకులకు, 10 సంవత్సరాలను పూర్తి చేసుకున్న అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమానికి డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు, అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ ఎం రమణ బాబు, డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ అప్పారావు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ శ్రీమతి కే రూప అకేష్ , డైరెక్టర్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఎవల్యూషన్ డాక్టర్ టి ఆర్ చైతన్య, వివిధ విభాగధిపతులు మరియుఅధ్యాపక సిబ్బంది అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

జగన్ టీం సిద్ధం..

(మొదటి పేజీ తరువాయి) మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని ప్రకటించారు. ఒంగోలు పార్లమెంట్ స్థానం నుంచి చిత్తూరు జిల్లాకు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ప్రకటించారు. శనివారం ఇడుపుల పాయలో ఆ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి పోటీచేసే అభ్యర్థులను ప్రకటించడంతో జిల్లాలో ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. గెలుపు మాదేనంటూ ఒకరినొకరు ఆలింగనం చేసుకొని స్వీట్లు పంచుకున్నారు.

ఇద్దరు కొత్తవారికి అవకాశం..

కనిగిరి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఉన్న బుర్ర మధుసూదన్ యాదవ్‌ను కందుకూరుకు మార్చి అదే నియోజకవర్గంలోని హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ దద్దాల నారాయణ యాదవ్‌కు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశాన్ని కల్పించారు. బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన దద్దాల నారాయణ యాదవ్ మొట్టమొదటి సారిగా ఎమ్మెల్యేగా బరిలో దిగనున్నారు. గతంలో స్థానిక ఎమ్మెల్యే బుర్ర మధు సూదన్ యాదవ్‌పై పార్టీలోనే ఆయనకు వ్యతిరేకంగా పనిచేశారు. జగన్మోహన్‌రెడ్డి నిర్వహించిన వివిధ సర్వేలలో బుర్రాను పక్కనపెట్టి దద్దాలను నారాయణ యాదవ్‌కు అవకాశం కల్పించారు. అదే విధంగా యర్రగొండపాలెం నియోజకవర్గం ఎమ్మెల్యే మంత్రి ఆదిమూలపు సురేష్‌ను అక్కడి నుంచి కొండేపి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో యర్రగొండపాలెం నుండి శింగరాయకొండకు చెందిన తాటిపత్రి చంద్రశేఖర్‌ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. కనిగిరి, యర్రగొండపాలెం నియోజకవర్గాల నుంచి బరిలో దిగిన ఇద్దరు మొట్టమొదటి సారిగా ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు.

నలుగురికి నియోజకవర్గాల మార్పు..

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో జిల్లాలోని నలుగురు ఎమ్మెల్యేలకు నియోజకవర్గాలను అటు ఇటుగా మార్చారు. వీరిలో మార్కాపురంకు చెందిన నాగార్జునరెడ్డి ఈసారి గిద్దలూరు నుంచి బరిలోదిగనుండగా అక్కడి ఎమ్మెల్యే అన్నా రాంబాబును మార్కాపురం నుంచి బరిలో దించారు. యర్రగొండపాలెం ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్‌ను కొండేపికి బాపట్లజిల్లా వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి మేరుగు నాగార్జునను సంతనూతలపాడు నుంచి బరిలో దిగనున్నారు.

ఆరోసారి బరిలోకి బాలినేని..

ఒంగోలు నియోజకవర్గం నుంచి బరిలో దిగుతున్న ఎమ్మెల్యే బాలినేని ఆరవసారి పోటీ చేయనున్నారు. మొట్టమొదటిగా 2004లో కాంగ్రెస్ పార్టీ తరపున బాలినేని శ్రీనివాసరెడ్డి ఒంగోలు ఎమ్మెల్యేగా పోటీ చేశారు. 2009లో పోటీ చేశారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం తన పదవికి రాజీనామా చేసి జగన్ వెంట నిలిచారు. అనంతరం 2012లో జరిగిన ఉప ఎన్నికల్లో బాలినేని శ్రీనివాసరెడ్డి పోటీ చేసి విజయం సాధించారు. 2014లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఓటమి చెందారు. 2019లో పోటీ చేసి విజయం సాధించారు. ప్రస్తుతం అదే పార్టీ నుంచి ఆరవసారి పోటీకి బరిలో దిగుతున్నారు.

బాపట్ల జిల్లా వైసీపీ అసెంబ్లీ అభ్యర్థులు ఖరారు

(మొదటి పేజీ తరువాయి) మరోసారి అసెంబ్లీ బరిలో నిలిపింది. కోన ముచ్చటగా మూడోసారి వైసీపీ తరుపున అసెంబ్లీ బరిలో దిగనున్నారు. వేమూరులో వరికూటి అశోక్‌బాబు, రేపల్లెలో డాక్టర్ ఈవూరు గణేశ్, చీరాలలో కరణం వెంకటేష్, అద్దంకిలో పానెం హనిమిరెడ్డి, పర్చూరులో యడం బాలాజీలో వైసీపీ తరుపున పోటీ చేయనున్నారని పార్టీ ప్రకటన చేసింది. అదేవిధంగా పార్లమెంట్ స్థానానికి సిట్టింగ్ ఎంపీ నందిగం సురేష్ మరోసారి పోటీ చేయనున్నట్లు ప్రకటించింది.
గత ఎన్నికల్లో పోటీ చేసిన స్థానాల్లో బాపట్ల సిట్టింగ్ ఎమ్మెల్యే కోన రఘుపతి మినహా మిగిలిన ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చారు. జిల్లాలో అన్నీ నియోజకవర్గాల గెలుపే ధ్యేయంగా సామాజిక సమీకరణాలు పరిగణనలోకి తీసుకుని పలు దఫాలుగా అభ్యర్థులపై చేపట్టిన సర్వేలు ఆధారంగా గెలుపోటములను ప్రమాణికంగా తీసుకుని సీఎం వైఎస్ జగన్ అభ్యర్థులను ఎంపిక చేశారని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.
జిల్లాలో వైసీపీ ఆరు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించగా టీడీపీ మాత్రం ఇప్పటి వరకు ప్రకటించిన జాబితాలో చీరాల మినహా ఐదు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది. రేపల్లె సిట్టింగ్ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, వేమూరు నక్కా ఆనంద్‌బాబు, బాపట్ల వేగేశన నరేంద్రవర్మ, పర్చూరు ఏలూరి సాంబశివరావు, అద్దంకి గొట్టిపాటి రవికుమార్ పేర్లను ప్రకటించిన టీడీపీ అధినేత చంద్రబాబు చీరాల స్థానానికి అభ్యర్థిని ప్రకటించలేదు. చీరాల మినహా అన్నీ నియోజకవర్గాల్లో వైసీపీ టీడీపీ అభ్యర్థుల ఎత్తులకు పై ఎత్తులు వేసుకుంటూ అసమ్మతి నేతలను చేరదీస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేసుకున్నారు.

పొట్టి శ్రీరాములు ఆదర్శనీయులు

(మొదటి పేజీ తరువాయి) చెప్పారు. నిర్దేశించుకున్న లక్ష్యాలు చేరుకోవ డానికి పట్టుదలతో ఉద్యమించారన్నారు. స్వాతంత్రం అనంతరం ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. సత్తిబాబు,జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి వై.నర్సారెడ్డి,సహాయ బీసీ సంక్షేమశాఖ అధికారి రాజేష్,సంక్షేమ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు డివిఎస్ నాగరాజు,పర్యవేక్షకులు జిలానిబాషా తదితరులు పాల్గొన్నారు.

టీడపీలోకి మాగుంట కుటుంబం

(మొదటి పేజీ తరువాయి) శుభపరిణామం అని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మాగుంటతో పాటు వారి అభిమానులు ఎక్కువ మంది తెలుగుదేశం పార్టీలో చేరి చంద్రబాబు నాయుడు ముందు కేరింతలు కొట్టారు. మాగుంటను జాగ్రత్తగా చూసుకుంటాను, మీకన్న బాగా చూసుకుంటానంటూ చంద్రబాబు నాయుడు ప్రతిస్పందించారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మాగుంట రాఘవరెడ్డి ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగనున్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ వివిధ రకాల సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో మాగుంట రాఘవరెడ్డికి సానుకూలమైన స్పందన రావడంతో రాఘవరెడ్డి ఎంపీగా బరిలో దిగనున్నారు. ఎంపీ అభ్యర్థుల జాబితాను చంద్రబాబు నాయుడు నేడో రేపో అధికారికంగా వెల్లడించనున్నారు. మాగుంట తెలుగుదేశం పార్టీలో చేరడంతో జిల్లాలో తెలుగుదేశం పార్టీలో జోష్ పెరిగింది. మాగుంటను తెలుగుదేశం పార్టీలో చేరాలని గతంలో జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులందరూ మాగుంట నివాసానికి వెళ్లి ఆహ్వానించారు. మాగుంట కూడా వైసీపీలో ఎదుర్కొన్న అవమానాలను దిగమింగి ఆ పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు నాయుడు సమక్షంలో చేరి ఒంగోలు ఎంపీగా సిద్ధమయ్యారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్, హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ మరియు దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ శనివారం కనిగిరి పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో లబ్ధిదారులకు సహాయ నిధి చెక్కులను వేశపోగు సువార్తమ్మ 55 వేల చెక్కును మరియు లింగంగుంట్ల,దాసర్లపల్లి, మాసాయిపేట,తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వారికి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ దద్దాల నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యానికి దూరం కాకూడదని మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి,సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి,కనిగిరి మార్కెట్ యాడ్ డైరెక్టర్ మరియు వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ కస్తాల బాలాజీ, నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి, సింగిల్ విండో చైర్మన్ యక్కంటి శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ సాని కొమ్ము మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో రక్తహీనత నివారణ

విశాలాంధ్ర-పర్చూరు: పౌష్టికాహారంతో రక్తహీనత నివారణ అవుతుందని సిడిపిఓ సుభద్ర తెలిపారు. నూతలపపాడు సెక్టార్ పరిధిలోని బొడవాడ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పిల్లల వ్యక్తిగత శుభ్రత పాటించాలని, సమతుల్యమైన ఆహారంతో ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ అన్నపూర్ణ, అంగన్‌వాడీ కార్యకర్త ఆర్.సునీత, హెచ్‌ఎం ప్రసాద్ ఉన్నారు.

మహిళల స్వావలంబనకు 'చేయూత'

విశాలాంధ్ర-పర్చూరు మహిళల స్వావలంబనకు చేయూత పథకం దోహదపడుతుందని వైసీపీ పర్చూరు నియోజకవర్గ అభ్యర్థి యడం బాలాజీ తెలిపారు. స్థానిక డిగ్రీ కళాశాలలో శనివారం చేయూత పథకం చెక్కును అందించారు. పథకాలపై పలువురు మహిళలు తెలిపారు. జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బాలాజీ మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 15,499 మందికి రూ.29.06 కోట్ల నిధులను జమచేశారని తెలిపారు. మహిళల సంక్షేమానికి, అభివృద్ధికి జగన్ ప్రభుత్వం కృషి చేసిందని, పారదర్శక పాలన కొనసాగిందని తెలిపారు. కార్యక్రమంలో వెలుగు ఏపీ లక్ష్మణాచారి, ఏపీఎం వంకాయలపాటి లాజరు, ఎంపిపి మేకా ఆనందకుమారి, వైస్‌ఎంపిపిలు కోటా ప్రసన్న శ్రీనివాసరావు, పాలేరు వీరయ్య, జడ్పీటీసీ యార్లగడ్డ రజనీ, సర్పంచ్ మల్లాది అంజమ్మ, ముప్పాళ్ళ రాఘవయ్య, పాలెపోగు రాంబాబు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఏపీఎంలు, వీఓఏలు, డ్వాక్రా మహిళలు ఉన్నారు.

గ్రామ స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యం : ఎంపీపీ

విశాలాంధ్ర-కొమరోలు : గ్రామ స్వరాజ్యం సీఎం జగన్మోహన్‌రెడ్డి తోనే సాధ్య మని కొమ రోలు ఎంపీపీ కామూరి అమూల్య తెలిపా రు. కొమరోలు మండలం లోని బ్రాహ్మణ పల్లె గ్రామ సచివా లయం, హెల్త్ సెంట ర్, రైతు భరోసా కేంద్రంను శనివారం ఉదయం ఎంపీపీ అమూల్య పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామ సచివాలయాల ద్వారా గ్రామాల్లోనే ప్రజల పనులు జరుగుతున్నాయన్నారు. వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సమస్యాత్మక కేంద్రంగా కొమరోలు

విశాలాంధ్ర-కొమరోలు : ఈ నెల 18వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని సమస్యాత్మకమైన పరీక్షా కేంద్రంగా విద్యాశాఖ ప్రకటించింది. ఈ సమస్యాత్మకమైన కేంద్రంపై పోలీసులు గట్టి నిఘా కూడా ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు.

ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకోవచ్చు

- తహసీల్దార్ పద్మావతి

విశాలాంధ్ర-పీసీపల్లి : ఓటు వేయలేని స్థితిలో ఉన్నవారు రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించు కోవచ్చునని తహసీల్దార్ ఆరవ పద్మావతి తెలిపారు. శనివారం పెద అలవల పాడు పంచాయతీ పరిధిలోని వడ్డెపాలెం గ్రామంలో బూత్ నెంబర్ 197లో 85 సంవత్సరాలకు పైబడిన వృద్ధులు వికలాంగులకు ఇంటి వద్దనే ఓటును ఎలా వినియోగించుకోవాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు కూడా ఎన్నికల్లో పాల్గొని ఓటును వినియోగించుకునేలా ఎన్నికల సంఘం వివిధ రకాల నూతన ప్రక్రియలను ప్రవేశపెడుతుందని యువకులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించడం ఓటు వేయాలన్న అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఓటు వేయలేని స్థితిలో ఉన్న వారికోసం సరిపడా సదుపాయాలను కల్పిస్తుందని దివ్యాంగులు, వయోవృద్ధులను దృష్టిలో ఉంచుకొని గతంలో పోలింగ్ కేంద్రాల వద్ద ట్రై, సైకిలను రాంపులను ఏర్పాటు చేసేవారని ప్రస్తుతం ఈ ఏడాది నిర్వహించబోయే ఎన్నికల్లో మంచానికే పరిమితమైన దివ్యాంగులు వయోవృద్ధుల కోసం వారి ఇంటికి నేరుగా వెళ్లి ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోనున్నారని అన్నారు. ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఈ విధానం విజయవంతం కావడంతో రాష్ట్రంలో దాని అమలు చేసేలా ఈసీ ఆదేశాలు జారీ చేసిందని అందుకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం పోలింగ్ కేంద్రాల వారిగా వృద్ధులు దివ్యాంగులను గుర్తించారని దివ్యాంగులు వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు గతంలో పలు రకాల ఇబ్బందులు పడాల్సివచ్చేదని వారి ఓట్లను రాబట్టుకునేందుకు వివిధ రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా మలుచుకునేందుకు ఓటర్లను ఇంటి వద్ద నుంచి వెళ్లి వృద్ధులను పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లేవారని ఇలాంటి పరిస్థితులు గమనించిన ఎన్నికల సంఘం వృద్ధులు వికలాంగులకు సైతం తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టిందని తెలిపారు. దివ్యాంగులు ఓటు వేసే పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపులను నిర్మించడం జరుగుతుందని కేంద్రాలకు వచ్చిన వారిని లోపలికి తీసుకెళ్లటానికి ట్రై సైకిలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. తహసీల్దార్ పద్మావతి వెంట హోమ్ ఓటింగ్ నోడల్ ఆఫీసర్ జరీనా అధికారులు బిఎల్వోలు తదితరులు ఉన్నారు.

టీడీపీలోకి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శనివారం తాడేపల్లిలోని మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు క్యాంపు కార్యాలయంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాగుంట రాఘవరెడ్డి ఆధ్వర్యంలో చంద్రశేఖర్ టీడీపీలో చేరారు. చంద్రబాబు నాయుడు దారపనేనికి కండువా కప్పి పార్టీ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బాచీన చెంచు గరటయ్య, కృష్ణ చైతన్య, పాలేటి రామారావు తదితరులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పామూరు మాజీ సింగల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, కావిటి వెంకట సుబ్బయ్య, మోరు పోయిన గంగరాజు యాదవ్, పోక నాయుడు బాబు, మట్లే రాహుల్ యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ మొహిద్దీన్‌లు పాల్గొన్నారు.

షంషిర్ అలీ బేగ్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా శనివారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డాక్టర్ మీర్జా షంషిర్ అలీ భేగ్‌ను వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ కార్పోరేషన్ డైరెక్టర్ మేడా వెంకట బద్రీనాథ్ తదితరులు ఉన్నారు

చిలకలూరిపేట సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : చిలకలూరిపేటలో జరగనున్న టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి ప్రచార సభను విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వెలిగండ్లలో టీడీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పార్టీలు నిర్వహిస్తున్న బహిరంగ సభను కార్యకర్తలు విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఈ సభకు విచ్చేయుచున్నందున ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధిక సంఖ్యలో సభకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, చిలకల కృష్ణారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి సాల్మన్ రాజ్, మండల తెలుగు రైతు అధ్యక్షులు మినిగ కాశయ్య,కొండు భాస్కర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటయ్య, ఒంగోలు శీను, వేన్న రమణారెడ్డి, చందా బాలకాశి రెడ్డి, బొబ్బ భూపాల్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన NORTHERN ARC CAPITAL, VIJAYAWADA BRANCH వారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు వద్దకు బాపట్లజిల్లా, రేపల్లె మున్సిపల్, డోర్.నెం.8-32-94 గూడవల్లి వారి వీధి కాపురస్తులు(లేటు) ఆరమండ్ల శ్రీనివాసరావుగారి కుమారుడు సుందరరావు గారు మరియు వారి కుటుంబ సభ్యులు అయిన ఆరుమళ్ళ వెంకటేశ్వరరావు వగైరాలు అందరికీ హక్కుకలిగిన దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిలో ఆరుమళ్ళ వెంకటేశ్వరరావు వగైరాలు వారికి గల 7/8వ వంతు హక్కును వదులుకొనుచూ ది.03-09-2022న హక్కువిడుదల దస్తావేజు నెం.5408/2022 యస్.ఆర్.ఓ రేపల్లెగా ఆరుమళ్ళ సుందరరావుగారి పేరుతో రిజిష్టరుచేసిన దరిమిలా సర్వహక్కులతో అనుభవించుచూ సదరు ఆస్తిపై ఋణంకొరకు నాక్లయింటును సంప్రదించియున్నారు. సదరు ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం.174/ 1964(ఆరుమళ్ళ సుందరరావుగారి పేరుతో)గల దస్తావేజు పోయినదని దొరకలేదని, దొరికినవారు తెచ్చి ఇవ్వగలరని తెలియపరుస్తూ సదరు ఆస్తిపై ఋణంకొరకు నాక్లయింటును సంప్రదించియున్నందున సదరు షెడ్యూలు ఆస్తిపై గాని, పోయిన దస్తావేజుపై గాని, మంజూరుచేయు ఋణముపై గాని ఎవరి కైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 7రోజుల లోపు వ్రాత పూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయవలెనని గడువు లోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్పేచి ఆస్తిగా భావించి లోను మంజూరుచేయబడును మరియు గడువు అనంతరమువచ్చు ఆక్షేపణలు, వగైరాలు నాక్లయింటు హక్కులను బైండుచేయబడవు.

షెడ్యూలు:బాపట్ల డి॥,రేపల్లె సబ్.డి॥యిలాకా రేపల్లె(మం), రేపల్లె మున్సిపల్ ఏరియాలో చేరినట్టి ఇసుకపల్లి డోరు నెంబరు 8-32-94రు గల ఇసుకపల్లి గ్రామ సర్వే.నెం.10/14రు యు. 0-27ట్లులో చ॥గ॥145.2లు స్థలము అందుగల ఆర్.సి.సి డాబా ఇల్లు వగైరాల ఆస్థికి **హద్దులు. తూర్పు:**కొడాలి వెంకట్రామయ్య గారి ఆస్థి హద్దు,అ.37.4లు, **దక్షిణం:** దున్నా శివ లీలా పార్వతి గారి ఆస్థి హద్దు,అ.35లు,**పడమర:**మున్సిపల్ రోడ్డు హద్దు, అ.37.4లు, **ఉత్తరం:**గుంటూరు భిక్షాలుగారి ఆస్థి హద్దు, అ.35లు.

సాంబేలు ఆంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, డోర్.నెం.54-15-13, మధు టవర్స్, ప్లాట్ నెం. ఎఫ్.ఎఫ్.2, భారతీ నగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ-8. సెల్: 9949533987
విజయవాడ తేది: 16-03-2024

ఒంగోలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No : 328/2023 - I.A. No. 327/2023
in O.S. No. 505/2023

వేమూరి శ్రీనివాసులు ... వాది/ పిటీషనర్
మరియు
గుర్రం పద్మావతి మరియు ఇతరులు
... ప్రతివాది/ రెస్పాండెంటు

ఈ దావాలో పరిహార నిమిత్తము మీ మీద దావా దాఖలు చేసియుండుట వలన స్వతహాగా గానీ, సంపూర్ణముగా సంజాయిషీ పొందిన అన్ని ప్రశ్నలకు ప్రత్యుత్తరము చెప్పకూడిన ప్లీడరు ద్వారా కానీ, సదరు దావాకు ప్రత్యుత్తరములు చెప్పగలందులకు 2024 సంవత్సరం మార్చి నెల **26వ** తారీఖు పగలరు **10:30** నిముషములకు పై కోర్టులో హాజరు అగుటకు నీకు/మీకు దావా సమను ద్వారా తెలియజేయుచున్నాను.

1) గుర్రం శకుంతల, భర్త కీ॥శే॥ రాంబాబు
2) గుర్రం శరత్, తండ్రి కీ॥శే॥ రాంబాబు
3) డి.హరిణి, తండ్రి కీ॥శే॥ రాంబాబు
4) గుర్రం సుధారాణి, భర్త కీ॥శే॥ రంగమనార్
5) గుర్రం నితిన్‌కుమార్, తండ్రి కీ॥శే॥ రంగమనార్
6) శీకకొల్లి కిరణ్, తండ్రి రవిభాస్కర్
7) శీకకొల్లి చంద్రహర్ష, తండ్రి రవిభాస్కర్

1 నుండి 5 వరకు ఇంటి నెంబరు 20-1-25 గుర్రం వారి వీధి, ఒంగోలు. 6, 7 వరకు గీత మందిరం ఎదురుగా, గాంధీ రోడ్డు, ఒంగోలు.

మీరు పై కోర్టులో తేది **26-03-2024** వ్యక్తిగతంగా గాని, ప్లీడర్ ద్వారా కానీ హాజరుకావలెను అని తెలియపరచటమైనది. లేనిచో రికార్డు ప్రకారము దావా తీర్మానం చేయబడునని తెలియజేయమైనది.

(పై కోర్టువారి ఉత్తర్వులతో

బద్దిపూడి శ్రీనివాసరావు, బి.ఎ., బి.ఎల్.
అడ్వకేట్, 35-4-69, సీతారామపురం,
ఒంగోలు, సెల్ : 9440660929

గ్రామాల అభివృద్ధే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర - బల్లికురవ : రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమమే అజెండాగా మారుమూల గ్రామాలలో సైతం సకల సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని జడ్పిటిసి చింతల అంజలి శ్రీనివాస్, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, బల్లికురవ మండల కన్వీనర్ ముద్దపాటి చంద్రశేఖర రావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన బల్లికురవ ఎస్సీ కాలనీలో 15 లక్షల జిల్లా పరిషత్ సాధారణ నిధులతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో మరొకసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు షేకు శ్రీనువలి,పసల నాగేశ్వరరావు,జి.వెంకటరామి రెడ్డి,మద్దినేని అశోక్, కే.శంకర్ రెడ్డి, మంచాల శ్రీనివాస్ రెడ్డి, చల్లగుండ్ల కోటిస్వామి, షేక్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : ఈనెల 18 నుంచి జరిగే పదో తరగతి పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని ఎంఈఓ సిహెచ్ గోపి అన్నారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో నిర్వహించిన అధ్యాపకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాస్ కాపీయింగ్ జరగకుండా, ఎలాంటి పొరపాటు లేకుండా చూడాలని అన్నారు. మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూనూరు పరీక్షా కేంద్రంలో పూనూరు, గన్నవరం,అనంతవరం,జాగర్లమూడి ఉన్నత పాఠశాలల విద్యార్థులు 107 మంది,యద్దనపూడి పరీక్షా కేంద్రంలో యద్దనపూడి ఉన్నత పాఠశాల,గురుకుల పాఠశాల విద్యార్థులు 134 మంది విద్యార్థులు పరీక్ష కు హాజరవుతారన్నారు.ఈ కార్యక్రమంలో యద్దనపూడి పరీక్షా కేంద్రం చీఫ్ జి.శివలింగారావు,డిపార్టెంటల్ ఆఫీసర్ సిహెచ్ శ్రీనివాసరావు,ప్రధానోపాధ్యాయులు రావి శ్రీనివాసరావు, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల పరిశీలన



విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : పది పరీక్షా కేంద్రాలను అధికారులు పరిశీలించారు. ఉప్పుగుండూరు అమనబ్రోలు గ్రామంలోని పరీక్షా కేంద్రాలను ఎంఈఓలు తిరుమలశెట్టి రవి, ఇవి రమణయ్య శనివారం పరిశీలించారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, తాగునీరు ఇతర సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలను కల్పించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులుగా మోషే

విశాలాంధ్ర-ఒంగోలు: జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులుగా వరపర్ల మోషే ఎంపికయ్యారు. విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో షర్మిలమ్మ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర నూతన కార్యవర్గం నియామక పత్రాలు అందజేశారు. జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షుడిగా వరపర్ల మోషేను నియమించారు. ఆ నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు ఏదా సుధాకర్ రెడ్డి ఆయనకు అందజేశారు. ఈ పదవి తనకు వచ్చిన సందర్భంగా మోషే మాట్లాడుతూ నా ఈ పదవికి కారకులైన ఆల్ ఇండియా కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కోఆర్డినేటర్ కొప్పుల రాజుకి, రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ సాకే శంకర్‌కి, ఏఐసీసీ సెక్రెటరీ తమిళనాడు ఇంచార్జ్ డాక్టర్ సిరివెల్ల ప్రసాద్‌కి, రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన ఉద్దండి మల్లికార్జున రావులకు ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన బాధ్యతను షర్మిలమ్మ నాయకత్వాన్ని బలపరిచే విధంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మోషే అన్నారు. రాష్ట్ర ఎస్సి డిపార్ట్మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున రావు, అధికార ప్రతినిధి మన్నెం ప్రసన్నరాజు, పఠాన్ కరి ముల్లా ఉంగరాల శ్రీనివాసరావు, ఎస్.కె రసూల్, ఎస్కే కరీముల్లా తదితరులు మోషేకు అభినందనలు తెలిపారు.

అణగారిన జాతుల గొంతుక కుసుమధర్మన్న

విశాలాంధ్ర-ఒంగోలు: తన జాతి జనుల మేలు కోసం జీవితాన్ని వెచ్చించిన అతికొద్ది మంది దళిత విద్యా వంతుల్లో 'కుసుమ ధర్మన్న కవి' ఒకరని, దళితులు బ్రిటిష్ పాలనలో కంటే, స్థానిక అగ్రవర్ణాల పాలనలోనే మరింతగా నలిగిపోయారని మొట్టమొదటగా చాటింది కుసుమ ధర్మన్నేనని, కాంగ్రెస్‌లో ఉంటూనే 'మాకొద్దీ నల్లదొరతనం' అంటూ గళం విప్పిన ధైర్యశాలియని తెలుపుతూ ధర్మన్న అంబేద్కర్ ఆలోచనలతో ప్రభావిత ఏడైనాడని,అంబేద్కర్ గురించి ఆంధ్రదేశంలో విస్తృతంగా ప్రచారం చేశాడని, అణగారిన జాతులకు గొంతు కవుతూ, అంబేద్కర్ భావాల ప్రచారం చేయటానికి "జయభేరి" అనే పక్ష పత్రికను స్థాపించాడని కళామిత్ర మండలి(తెలుగు లోగిలి) జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు ఒక సమావేశానికి అధ్యక్షత వహించి, కుసుమ ధర్మన్న జీవితంపై పత్ర సమర్పణ చేసి మాట్లాడారు. ఈసదస్సు తొలి తెలుగు దళిత కవితా వైతాళికుడు, మహాకవి కుసుమ ధర్మన్న 125వ జయంతోత్సవాల సందర్భంగా ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం, కుసుమ ధర్మన్న కళాపీఠం సంయుక్త నిర్వహణలో ఈరోజు 16వ తేదీ ఉదయం నుంచి సాయంత్రం వరకు శనివారం రాజమహేంద్రవరం 'ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం' సెమినార్ హాల్లో నిర్వహించారు. ఈజాతీయ సెమినార్‌లో చాలా మంది అధ్యాపకులు పాల్గొని పత్ర సమర్పణ చేశారు. ఈ జాతీయ తెలుగు సదస్సుకు నిర్వాహకులుగా డాక్టర్ తరపట్ల సత్యనారాయణ, డా. రాధా కుసుమలు వ్యవహరించారు. ఈ సందర్భంగా కవి సమ్మేళనం ఏర్పాటుతోపాటు కుసుమ ధర్మన్న పేరిట పురస్కారాన్ని డాక్టర్ తరపట్ల సత్యనారాయణకు ప్రదానం చేశారు. ఈ సదస్సుకు నన్నయ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథు లుగా రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద్ మూర్తి, మద్రాసు యూనివర్సిటీ తెలుగు శాఖాధిపతి ఆచార్య విస్తాలి శంకరరావు , ఆంధ్ర విశ్వ విద్యాలయం తెలుగు శాఖ సహాయ ఆచార్య డా బూసి వెంకటస్వామి మరియు సభాధ్యక్షులు ఆచార్య డి. జ్యోతిర్మయులు, ర్యాలీ శ్రీనివా సులు పాల్గొన్నారని తెలిపారు. అనంతరం కవులు, రచయితలందర్నీ నిర్వాహకులు సత్కరించారు.

ప్రజా గళం సభ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - వేమూరు : తెలుగుదేశం పార్టీ జనసేన,బిజెపి పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం చిలకలూరిపేటలో జరిగే ప్రజాగళం బహిరంగ సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని మాజీమంత్రి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు పిలుపునిచ్చారు.శనివారం వేమూరులో తెలుగుదేశం పార్టీ జనసేన ఆధ్వర్యంలో పార్టీ విస్తృతస్థాయి సమావేశ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు తెలుగుదేశంపార్టీ,జనసేన,బిజెపి కలిసి ఎన్నికలలో పోటీ చేసేందుకు సమయత్తమవుతున్న సందర్భంగా ఉమ్మడి కార్యాచరణతో ప్రజాగళం సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ,చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ కలిసి పాల్గొనే ఈ సభకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.పార్టీ నాయకులు సభకు వెళ్లే ఏర్పాట్లపై మాట్లాడుకుని చర్యలు తీసుకోవాలని సూచించారు.రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపిలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడబోతుందని ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రంలో వైసిపి అరాచక ప్రభుత్వాన్ని ప్రారద్రోలేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అందుకు అనుగుణంగా పార్టీ శ్రేణులు పనిచేసి తెలుగుదేశం పార్టీ విజయాన్ని కృషి చేయాలన్నారు.ఎన్నికల్లో గెలవలేమనే భయంతో వైసిపి ప్రజలను అనేక ప్రలోభాలకు గురి చేస్తుందని విమర్శించారు.ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న చిన్న చిన్న ఉద్యోగులకు డబ్బు, బహుమతులు,తాయిలాలు రూపంలో అందిస్తూ ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆనందబాబు విమర్శించారు. వైసిపి ఏ విధంగా ప్రలోభాలు పెట్టిన ప్రజలు ఆ పార్టీని విశ్వసించరని ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని ఆనందబాబు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రజాగళం సదస్సుకు వెళ్లే ఏర్పాట్లపై పార్టీ నాయకులతో చర్చించుకున్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయబాబు,జనసేన సమన్వయకర్త రాజేష్, సోమరౌతు అనురాధ,డాక్టర్ మధుసూదన్ ప్రసాద్, మైనేని మురళీకృష్ణ, దండే సుబ్బారావు,వాకా శేషబాబు,ఎల్లారెడ్డి, గొట్టిపాటి భాను గంగాధర్, శివారెడ్డి,ఎలవర్తి బ్రహ్మానందం,అమ్మిశెట్టి శ్రీరామ్మూర్తి, చావలి సర్పంచ్ విష్ణుమొలకుల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు నివాళి

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు, ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలు అర్పించిన శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. నాడు తెలుగు ప్రజల భవిష్యత్తు కోసం ప్రాణాలను త్యజించిన అమరజీవి శ్రీరాములు అని, వారి ఆశయ సాధన కోసం ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, రాష్ట్ర బీసీ కార్యదర్శి బైలడుగు బాలయ్య యాదవ్, మాజీ సర్పంచులు చెన్నబోయిన రామకృష్ణ యాదవ్, వలపూరి ప్రసాద్, చేరెడ్డి జయరామిరెడ్డి, ఆవుల రాజగోపాల్, వైశ్య నాయకులు బి.వి.ఎస్. రమేష్, రాచర్ల మండల అధ్యక్షులు కటికే యోగానంద్, పార్లమెంట్ నాయకులు గోపిరెడ్డి జీవనేశ్వర రెడ్డి, కంచర్ల కిరణ్, వినుకొండ చిన్న, మహమ్మద్ జానీ, మౌలాలి, విష్ణు కుమార్ మరియు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని సీతారామ ఫంక్షన్ హాల్లో చేగిరెడ్డి రోషిరెడ్డి కుమారుని వివాహానికి గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం నూతన వధూవరులకు ప్రవీణ్ కుమార్‌రెడ్డి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్ధవీడు మాజీ ఎంపీపీ గోటికె రాజేశ్వర్ రెడ్డి, గోటికె ప్రసాద్‌రెడ్డి, గోటికె రవీంద్రారెడ్డి, ఎం.వెంకట్రామిరెడ్డి, రంగారెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా చిన్న కోటేశ్వరరావు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా కొనకనమిట్ల మండలం గనివానిపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు మంచి కల చిన్నకోటేశ్వరరావు నియమితులయ్యారు ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేసిన మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ముందుగా చినకోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు ఈ పదవి దక్కేందుకు కృషిచేసిన ఆంధ్రప్రదేశ్ ఎ ఐ సి అధ్యక్షులు జిల్లా వైకాపా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట్ రెడ్డికి ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులు రెడ్డికి మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ కు గిద్దలూరు మార్కాపురం ఎమ్మెల్యేలు కేపీ నాగార్జున రెడ్డి అన్నా వెంకట రాంబాబు కు మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులు రెడ్డికి వెన్న హనుమారెడ్డికి చినకోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు నాపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవి కట్ట పెట్టినందుకు శక్తివంచన లేకుండా పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు.

ఉమ్మడి అభ్యర్థి ఉగ్రను గెలిపించండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డిని అత్యధిక మెజారిటీతో కనిగిరి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త వరికూటి నాగరాజు అన్నారు. మండలంలోని జిల్లెల పాడు గ్రామంలో వెలిగండ్ల జనసేన పార్టీ మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శనివారం జనసేన జెండా ఆవిష్కరణ జరిగింది ఈ సందర్భంగా జనసేన కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి నాగరాజు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని ప్రజల ఇబ్బందులు పోవాలంటే రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దదించాలన్నారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రగోపాల్‌రెడ్డి, మండల టిడిపి నాయకులు చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, కర్నాటి భాస్కర్ రెడ్డి, జనసేన నాయకులు మాదాసు రమేష్, రామిశెట్టి సునీల్ కుమార్, ఇండ్ల రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలసిన నూకసాని

విశాలాంధ్ర-ఒంగోలు: మార్చి 28వ తేదీ ఒంగోలులోని ఏ-1 కన్వెన్షన్ హాల్లో జరగనున్న తన కుమారుని వివాహానికి తప్పక హాజరు కావాలని తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ బాబుని ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిసి వివాహ పత్రికను అందించి ఆహ్వానించారు. నూతన వధూవరులకు శుభాశీస్సులు అందించాలని లోకేష్ బాబును ప్రత్యేకంగా కోరారు. ఎన్నికలకు కావాల్సిన సమయం ఉన్నందున తప్పనిసరిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తానని ఈ సందర్భంగా లోకేష్ హామీ ఇచ్చారు.

లోక్ అదాలత్‌లో 120 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు కోర్ట్ ఆవరణలో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 120 కేసులు పరిష్కరించామని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ తెలిపారు. అందులో సివిల్ కేసులు 20, క్రిమినల్ కేసులు 70, చెక్ బౌన్స్ కేసులు 7,మనోవర్తి మరియు గృహహింస కేసులు 13 మరియు బి.యస్.ఎన్. యల్ కేసులు 10.మొత్తం 120 కేసులకు కలిపి 71 లక్షల 10 వేల 874 రూపాయల లావాదే వీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ బెంచ్ సభ్యులు జి.ఆనంద్ కుమార్, ఎం.పిచ్చయ్య మరియు సీని యర్, జూనియర్ న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది పారా లీగల్ వాలంటర్ అద్దంకి మధుసూధనరావు పాల్గొన్నారు.

వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బీఎన్

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : పలు గ్రామాల్లో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. మద్దిరాలపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కాటా శేషయ్య కుమారుడు వివాహ వేడుకలు శనివారం జరిగాయి. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీఎన్ విజయ్ కుమార్, బాపట్ల పార్లమెంటు అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్ నూతన దంపతులు శ్రీనాథ్ అరుంధతి లను ఆశీర్వదించారు. అనంతరం కే తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల నరేష్ కుమార్తె యశస్వి ఓణీల వేడుకల్లో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్ పాల్గొని ఆశీర్వదించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు, నాయకులు గుమ్మడి సాయిబాబా, కాకర్ల లక్ష్మీ వరప్రసాద్, పెనుబోతు సునీల్, నెప్పల శివకృష్ణ, స్వర్ణ కిషోర్, తక్కెళ్ళపాడు సర్పంచ్ నూతలపాటి రామ్మోహన్ రావు,చావా శేఖర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ యాక్టు హత్య కేసులో బాధితులకు ప్రభుత్వ ఉద్యోగం

విశాలాంధ్ర-ఒంగోలు: దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు కృషితో ఒంగోలు రామ్ నగర్లో 2022లో హత్యకు గురైన దళితుడు బండి సుధీర్‌కు ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది. జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ శనివారం కలెక్టరేట్లో బండి సుధీర్ కు ఒంగోలులోని ఐటిఐ (బాలుర) కళాశాలలో జూని యర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇచ్చారు. అపాయింట్మెంట్ ఆర్డర్ తీసుకున్న అనంతరం బండి సుధీర్, చెంచురత్నం భార్య కోటేశ్వరమ్మలు దళిత హక్కుల పరిరక్షణ సమితి కార్యాలయానికి చేరుకొని, నీలం నాగేంద్రరావుకు కృత జ్ఞతలు తెలిపారు. ఉలవపాడు సమీపంలోని రామాయ పట్నం గ్రామానికి చెందిన బండి చెంచురత్నం ఎస్సీ మాల కులస్తుడు. బతుకుదెరువు కోసం 20 సంవత్స రాల క్రితం ఒంగోలు వచ్చి, రామ్ నగర్లో అంగన్వాడి ఆఫీస్ కి వెళ్లే దారిలో టీ బంకు పెట్టుకుని జీవిస్తున్నాడు. బాలసదనం పక్క వీధిలో అద్దెకు ఉంటున్నాడు. చెంచురత్నం ఇంటి పైన ఉన్న ఆటో డ్రైవర్ నాగూర్ వలి నివాసం ఉండేవాడు. నాగూర్ వలి ఆచూకీ కోసం వచ్చిన పోలీసులకు చెంచురత్నం నాగూర్ వలి ఇల్లు చూపించడంతో, నాగూర్ వలి చెంచురత్నం మీద కక్షపెంచుకున్నాడు. చెంచురత్నం బంకు దగ్గరకు వెళ్లి అనేకసార్లు దౌర్జన్యం చేశాడు. 2022 డిసెంబర్ 11న పై అంతస్తు నుండి నాగూర్ వలి కిందనున్న చెంచు రత్నం తలపై కొండరాయి విసిరాడు. తీవ్రంగా గాయ పడిన చెంచురత్నం హాస్పిటల్లో మరణించాడు. మొదట పోలీసులు అనుమానాస్పద మరణం కింద కేసు నమోదు చేశారు. ఈ విషయం తెలిసి నీలం నాగేంద్రరావు హత్య కేసుగా మార్పించారు. మల్లికా గార్గ్ , డీఎస్పీ నాగరాజును కలిసి ఎస్సీ ఎస్టీ యాక్ట్ హత్య కేసు సెక్షన్లు వేశారు. కుటుంబ పెద్ద చెంచురత్నం మరణించడంతో, చెంచురత్నం సంతానమైన ఇద్దరు ఆడపిల్లలు ఒక మగ పిల్లవాడు, భార్య అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీరి బాధలను చూసి చలించిన నీలం నాగేంద్ర 2022 నుండి అనేక పర్యాయాలు కలెక్టర్ ను కలిసి చెంచు రత్నం కుటుంబానికి రూ.8.25లక్షల రిలీఫ్ తో పాటు, చెంచురత్నం భార్య కోటేశ్వరమ్మకు జీవితాంతం ప్రతినెల డిఏతో కూడిన మంత్లీ పెన్షన్ రూ.5వేలు మంజూరు చేయించారు. బండి సుధీర్ ఎస్సీ కావడంతో, ఎస్సీ రోస్టర్ పాయింట్ లో ఉద్యోగాలు లేవని, ఎస్సీ రోస్టర్ పాయింట్లు రిటైర్ కావడం లేదని, సుధీర్ కు ఉద్యోగం ఇవ్వకుండా చాలాకాలం పెండింగ్లో పెట్టారు. దీంతో నాగేంద్ర కలెక్టర్ తో మాట్లాడి ఓసి జనరల్ రోస్టర్ పాయింట్ 13 లో సుధీర్ కు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇచ్చేలా కృషి చేశారు.

పొట్టి శ్రీరాములు జీవితం ఆదర్శనీయం

విశాలాంధ్ర-ముండ్లమూరు : స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి ని ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. ముందుగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పులికొండ శ్రీనివాసరావు మాట్లా డుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి అయిన మహా పురుషుడు, సత్యము, అహింస, హరిజనోద్ధరణ, అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయు డు పొట్టి శ్రీరాములు అని తెలిపారు. నేటి యువతకు పొట్టి శ్రీరాములు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య నాయకులు దేవత శ్రీనివాసరావు, అమరా వెంకటేశ్వర్లు, వలేటి రమేష్ బాబు, పులికొండ శ్రీనివాసరావు, నరహరి నారాయణ, పులికొండ వెంకటరావు, పాలె పోగు డగ్లస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగళం బహిరంగ సభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-హనుమంతుని పాడు : నేడు జరిగే చిలకలూరిపేట బొప్పూడి మండలం ప్రసన్నాంజ నేయ స్వామి గుడి వద్ద జరిగే ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో చారిత్రాత్మక సంచలనం ప్రజా గళం భారీ బహిరంగ సభకు భారత ప్రధాని నరేంద్ర మోడీ, మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్,తిరుగులేని ప్రజా నాయకులు పాల్గొంటున్న సందర్భంగా ఈ ప్రజాగళం భారీ బహిరంగ సభకు లక్షలాదమంది తరలివచ్చి జయప్రదం చేయాలని హెచ్ఎంపాడు టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మరియు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

లోక్ అదాలత్‌లో 30 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-కనిగిరి : కోర్టు ఆవరణలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 30 కేసులు పరిష్కారం అయి నట్లు జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె.భరత్ చంద్ర తెలిపారు. ఏడాది కిందట కుటుంబ కలహాలతో విడిపోయిన భార్యాభర్తలు లోక్ అదాలత్‌లో రాజీ పడ్డారు. ఈ క్రమంలో దంపతులు కోర్టువారికి, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంద ర్భంగా క్రిమినల్ కేసులు 21, సివిల్ కేసులు6,భరణం కేసులు 3 ఇరువర్గాల వారిని రాజీ కుదిర్చి పరిష్కరించి నట్లు జడ్జి తెలిపారు. కక్షలు, కార్పణ్యాలకు వెళ్లకుండా రాజీ మార్గం అనుసరించాలని సూచించారు. చిన్న పొరపాటు క్షణికావేశం కారణంగా గొడవలు,మనస్పర్థలు పెట్టుకొని కేసులు దాకా వెళ్ళి కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృథా చేసుకోవడమే కాకుండా, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనంతరం చట్టా లపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో కనిగిరి కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు, ప్యానల్ న్యాయవా దులు, పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది ఉన్నారు.

ఆశ్రమంలోనికి వృద్ధుడు

విశాలాంధ్ర-కురిచేడు : కేరళకు చెందిన కుమార్ భార్యా పిల్లలను కోల్పోయి బతుకుతెరువు కోసం నరసరావుపేట చేరి హోటల్లో పని చేస్తూ జీవనం సాగిస్తూ ఉన్నాడు. ఇలా కాలం గడిచే కొలది వృద్ధాప్యం పై పడటం వల్ల ఇప్పుడు పనులు చేసు కోలేని పరిస్థితిలో చేరినందున బిక్షాటన చేస్తూ రాత్రుల సమయంలో రైల్వే స్టేషన్లో నిద్రిస్తూ జీవనం సాగిస్తున్న వ్యక్తిని గమనించిన కొందరు కురిసేడు మండలంలోని పడమట వీరాయపాలెం గ్రామంలో ఉన్న శ్రీ కరుణ వృద్ధాశ్రమం నిర్వాహకులు కాశయ్యతో మాట్లాడి శనివారం ఆ వ్యక్తిని చేర్పించినట్లు వారు తెలిపారు. ఇందుకు సహకరించిన గుంటూరు రిటైర్డ్ ఎంఈఓ కమలాకర్ నరసరావుపేట గోల్డ్ షాప్ రమేష్ రెడ్డి సహాయం అందించారు.

ప్రజాగళం బహిరంగ సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : తెలుగుదేశం,బిజెపి,జనసేన ఆధ్వర్యంలో చిలకలూరిపేట నియోజకవర్గం బొప్పూడిలో జరగనున్న ప్రజాగళం విజయవంతం చేయాలని మండల టీడీపీ అధ్యక్షులు నల్లపనేని రంగయ్య చౌదరి అన్నారు. పర్చూరు ఎమ్మెల్యే సాంబశివరావు ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల నుండి నాయకులు కార్యకర్తలు భారీగా ప్రజాగళం సభకు హాజరుకావాలని,సభకు ప్రధాని నరేంద్ర మోడీ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు,జనసేనాని పవన్ కళ్యాణ్ ముఖ్య నాయకులు పాల్గొంటారని,ఈ భారీ బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అనుబంధ సంఘాల నేతలు,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరినీ,పేరుపేరునా అందరినీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కనపర్తి నాగేశ్వరావు,గుదే తారక రామారావు,రాయపాటి సీతయ్య,కొరియాల వంశీకృష్ణ, కోయ సతీష్ సింగ్ చంద్రశేఖర్,కర్లపూడి నారాయణస్వామి,బోయపాటి సాంబశివరావు,ఈరపనేని వాసు,సూరి శెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ, కొండల రాయుడు,సూరిశెట్టి సతీష్,బత్తుల శివాజీ,ఈదల అనిల్ కుమార్,నిమ్మల సాంబశివరావు, పేరవల్లి వెంకట్రావు ,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ జన్ గ్లోబల్ స్కూల్ సహకారంతో విద్యా పరికరాలు పంపిణీ

విశాలాంధ్ర-సింగరాయకొండ : మండలంలోని పాత సింగ రాయకొండ గ్రామ పంచాయతీలోని తాతయ్య కాలనీలోని విద్యార్థిని విద్యార్థులకు సింగరాయకొండ లోని స్మార్ట్ జెన్ గ్లోబల్ స్కూల్ ఆధ్వ ర్యంలో పుస్తకాలు పెన్నులు విద్యా సంబంధించిన పరికరాలను విద్యార్థులకు స్కూలు యాజమాన్య చైర్మన్ శ్రీనివాసరావు కరస్పాండెంట్ డాక్టర్ గీతారాణిలు తమ చేతుల మీదగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గీతారాణి పిల్లలనుద్దేశించి మాట్లాడుతూ మీరంతా బాగా కష్టపడి చదువుకోవాలని, అందుకు కావలసినవి అందిస్తామని తెలియజేశారు. విద్యార్థుల ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర కీలకమైనదని,దానిని మీరు భాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తల్లిదండ్రులకు సూచనలిచ్చారు.అనంతరం బాలబాలికలకు అల్పాహారం అందజేయడం జరిగింది.

ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు

రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ షంషీర్ అలీ బేగ్

విశాలాంధ్ర-మార్కాపురం : తనకు రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవికి ఎంపిక చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు డాక్టర్ షంషీర్ అలీ భేగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే తనకు పదవి రావడంలో సహకరించిన మార్కాపురం, గిద్దలూరు ఎమ్మెల్యేలు కెపి నాగార్జునరెడ్డి, అన్నా రాంబాబు, ఒంగోలు పార్లమెంటు వైసిపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి, వైసిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వై. విజయ సాయిరెడ్డి, డిప్యూటీ సిఎం అంజాద్ భాష,మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిములపు సురేష్, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఏపిఐఐసి చైర్మన్ జంకె వెంకట రెడ్డి, జిల్లా పరిషత్తు ఛైర్మన్ బుచేపల్లి వెంకాయమ్మ, జిల్లాలోని పార్టీ ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు పార్టీ నాయకులకు రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ భేగ్ కృతజ్ఞతలు తెలిపారు.

అక్రమ డిప్యూటేషన్ ఆర్డర్లను రద్దు చేయాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : విద్యుత్ శాఖ మార్కాపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి నాగేశ్వరరావు ఇచ్చిన అక్రమ డిప్యూటేషన్ ఆర్డర్లను వెంటనే రద్దు చేయాలని ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్-1104 యూనియన్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కె. మల్లికార్జునరావు, సిహెచ్ రవికాంత్ లు డిమాండ్ చేశారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏకపక్ష నిర్ణయాలకు వ్యతిరేకంగా మూడవరోజు డివిజన్లోని సబ్ స్టేషన్ల ముందు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గత నాలుగు రోజుల క్రితం అర్ధరాత్రి అక్రమ డిప్యూటేషన్ ఆర్డర్ ఇచ్చి సెలవు పై వెళ్లటం హేయమైన చర్యగా వారు ఎద్దేవ చేశారు. తన ప్రయోజనాల కోసం నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి అర్ధరాత్రి డిప్యూటేషన్ ఆర్డర్లు ఇవ్వడం శోచనీయమన్నారు. అక్రమ డిప్యూటేషన్ ఆర్డర్లు రద్దు చేసే వరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈనెల 21వ తేదీ నుంచి డివిజన్ ఆఫీస్ వద్ద రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు.

సిద్ధవటం వారి కళ్యాణ మహోత్సవంలో దద్దాల

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలోని సిద్ధవటం నరసింహారెడ్డి, సుస్మితల వివాహ వేడుకలు శనివారం స్థానిక అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలలో కనిగిరి వైసిపి ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, వైసీపీ మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయికిరణ్‌లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ సీనియర్ జిల్లా నాయకులు కల్లూరి రామిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చాంద్ బాషా, అంబటి కొండారెడ్డి, అంజూరి సత్యంరెడ్డి, సలీం తదితరులు ఉన్నారు.

ఫ్లెక్సీలు బ్యానర్లు,కటౌట్లు తొలగించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల కమిషన్ ఎన్నికల కోడ్ ప్రకటించే అవకాశం ఉన్న నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను, బ్యానర్లను, కటౌట్లను, వివిధ రాజకీయ పార్టీలు, పలు స్వచ్ఛంద సంస్థలు వెంటనే తొలగించి అధికారులకు సహకరించాలని దర్శి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంవిఎస్ లోకేశ్వరరావు అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జై మధుబాబు అధ్యక్షతన శనివారం అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, ఎన్నికల ప్రవర్తన నియమావళి ముందస్తు ప్రణాళికలో సిద్ధంగా ఉండాలన్నారు. సీఐ వారు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే 72 గంటల్లో చర్యలు తీసుకోవాలన్నారు. అనధికార రాజకీయ ప్రకటనలు, వాల్ పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగులు, బ్యానర్లు, జండాలను, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని తెలియజేశారు. పబ్లిక్ ఆస్తులు వద్ద, బహిరంగ ప్రదేశాలలో, బస్టాండ్లు, విద్యుత్తు స్తంభాలు, టెలిఫోన్ స్తంభాలు, స్థానిక సంస్థల భవనాలపై ఉన్న వాటిని తొలగించాలని సూచించారు. ఎన్నికల మండల స్పెషల్ ఆఫీసర్ గా ఎంపీడీవో బి శంకరరావు గ్రామాల్లో పర్యటించి ఎక్కడా లేకుండా చేయించాలన్నారు.అదేవిధంగా శంకరాపురం దగ్గర చెక్ పోస్ట్ నిర్ణయించడమైనది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ అద్దంకి ప్రవంతి, సీనియర్ అసిస్టెంట్ పోగుల శేషగిరిరావు, విఆర్ఓ సిహెచ్ బ్రహ్మ తేజ, పోలీస్ కానిస్టేబుల్ మరియా బాబు, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాసరావు, జి దేవకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులో కొన్ని పాఠశాలలలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక పొట్టి శ్రీరాములు పార్కులో ఉన్న విగ్రహానికి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కె.వి జగన్ బాబు ఆధ్వర్యంలో, కలుజువ్వలపాడు పంచాయతీలోని లింగారెడ్డి కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మౌలాలి, లక్ష్మక్క పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె జగన్ బాబు ఆధ్వర్యంలో అమరజీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 56 రోజులు కఠోరమైన నిరాహార దీక్ష చేసిప్రాణాలనుపోగొట్టుకున్నాడన్నారు. ఆయన మరణానంతరం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర అవతరణ ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మరియు లక్ష్మక్కపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి జగన్ బాబు, లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె మౌలాలి, ఎస్కే శక్షావలి, షేక్ షూకూర్, విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

నారాయణయాదవ్‌కు మద్దతుగా యువత ర్యాలీ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం కనిగిరిలో భారీ బైక్ ర్యాలీ జరిగింది. కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల యువత దద్దాల నారాయణ యాదవ్ కు మద్దతుగా ర్యాలీ చేపట్టారు. తొలుత చెక్‌పోస్ట్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఒంగోలు బస్టాండ్, ఎమ్మెస్సార్ రోడ్, వైఎస్ఆర్ రోడ్ మీదుగా పామూరు బస్టాండ్ కు చేరుకుంది. ఈ సందర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థిగా అవకాశం కల్పించడం యువతకు జగనన్న ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తు చేశారు. ప్రజా సంక్షేమ పాలన సాగాలంటే జగనన్నను తిరిగి అందరం ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వై ఎం ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసిలు గుంటకు తిరుపతిరెడ్డి, కనిగిరి జెడ్పిటిసి కస్తూరి రెడ్డి, కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ రాచపూడి మాణిక్య రావు, ఎస్వీఎస్ గోవర్ధన్ రెడ్డి,కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం, కటికల వెంకటరత్నం పీసీపల్లి ఎంపీపీ అత్యాల జఫన్యా, బసిరెడ్డి పిచ్చి రెడ్డి, కౌన్సిలర్లు శ్రీరామ్ సతీష్, దేవకి రాజీవ్,కో ఆప్షన్ సభ్యులు చింతం శీను, గూడూరి అబ్రహం లింకన్, వైసిపి శ్రేణులు పాల్గొన్నాయి.

రామయ్యను పరామర్శించిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-పామూరు : పి.సి.పల్లి మండల టిడిపి అధ్యక్షులు వేమూరి రామయ్య చౌదరి ఇటీవల అనారోగ్య బారినపడి చెన్నై నగరంలో మెరుగైన చికిత్స జరిగింది. ప్రస్తుతం తన స్వగృహంలో విశ్రాంతి పొందుతున్నారు. శనివారం పామూరు మండల టిడిపి నాయకులు రామయ్యను విమర్శించి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో పామూరు మాజీ ఎంపీపీ గుంటుపల్లి దశరథ రామయ్య, టిడిపి జిల్లా నాయకులు యారవ ప్రసాద్‌రెడ్డి, యస్‌డి అమీర్ బాబు, పామూరు మాజీ సర్పంచ్ డి.వి మనోహర్,మాజీ ఎంపీటీసీ సభ్యులు ఇర్రి కోటిరెడ్డి, మంద్ర రమణయ్య తదితరులు ఉన్నారు.

రవికి పీహెచ్‌డీ ప్రదానం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరికి చెందిన డాక్టర్ ఇండ్ల రవి వైద్య విభాగంలో పీహెచ్డీ పట్టా పొందారు. ఈయన వినాయక మిషన్స్ రీచర్స్ ఫౌండేషన్ యూనివర్సిటీ నుండి మెడికల్ ఫార్మకాలజీలో పీహెచ్ డీ కోర్సును పూర్తి చేసి పట్టా పొందారు. కనిగిరి పట్టణం సాయిబాబా గుడి వీధికి చెందిన ఇండ్ల మాల కొండయ్య (లేట్) - సుబ్బులు దంపతుల పెద్ద కుమారుడు ఇండ్ల రవి. ఇతను విస్టార్ అల్బినో ఎలుకలపై ప్రయోగాలు చేసి వాటి జీవన విధానంలో ఆందోళన మరియు మతి మరుపుపై ప్రత్యేక దృష్టి సారించి సిఎన్ఎస్ కార్యాచరణ యొక్క మూల్యాంకనంపై సమగ్ర అధ్యయనం చేశారు. ఆందోళన, మతిమరుపు తగ్గించే గుణం ముకునా ప్రూరియన్స్ అనే మొక్కకు ఉందని ప్రయోగాల ద్వారా నిరూపించారు. ఇండ్ల రవి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో అనుబంధమైన మహారాజా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ విజయనగరంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేశారు. గత 11 ఏళ్లగా వివిధ మెడికల్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తూ అపారమైన ప్రావీణ్యం సంపాదించారు. కేరళలోని పాలక్కాడ్ కరుణ మెడికల్ కాలేజీలో ట్యూటర్ గా చేరి అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేశారు. ఇండ్ల రవి పీహెచ్డీ పట్టా పొందటంతో ప్రజలు, జిల్లా వాసులు డాక్టర్ ఇండ్ల రవికి, కుటుంబ సభ్యులకు అభినందనలు తెలుపు తున్నారు.

దద్దాలను గెలిపించండి :చింతలచెరువు

విశాలాంధ్ర-పామూరు : యువకుడు విద్యావంతుడైన వైసిపి కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణను గెలిపించాలని కనిగిరి పరిశీలకులు రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి శనివారం మండలంలోని రావి గుంట పల్లెలో దద్దాలతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైసిపి ఆత్మీయులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పార్టీ నాయకులు, గృహ సారథులు సమన్వయంతో పనిచేసి వైసిపి విజయం సాధించేందుకు కృషి చేయాలని కోరారు. వైసిపి జిల్లా నాయకులు ఒంమేగా రామిరెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ చాంద్ బాషా, మండలం బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయ భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ కేతు రమేష్ రెడ్డి, వైసీపీ ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం మాజీ ఎంపీటీసీ వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మహాపురుషుడు పొట్టి శ్రీరాములు

విశాలాంధ్ర – చీరాల : ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములని మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ ప్రెసిడెంట్ వేముల చంద్రశేఖర్,న్యాయవాది కనపర్తి రామారావులు అన్నారు.శనివారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా భారతీ డిగ్రీ కాలేజీలో పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రపై వ్యాస రచన పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం వ్యాస రచన పోటీ లో విజేతలకి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి అధ్యక్షుడు చుండూరి కృష్ణమూర్తి,పవని భాను చంద్రమూర్తి, సర్వసెట్టి సుబ్బరామయ్య,విశ్రాంత ప్రిన్సిపాల్ రంగ నాయకులు గుప్త,ఎం.బ్రహ్మయ్య ,యు. జయశంకర ప్రసాద్, అన్నంరాజు సుబ్బారావు, సంకా చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

విశాలాంధ్ర – చీరాల రూరల్ : భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడు,తెలుగు ప్రజల ప్రత్యేక రాష్ట్ర సాధకులు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా స్థానికంగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చీరాల ఏరియా ఆస్పత్రిలో ఉన్న గర్భిణీలకు,పిల్లలకు,బాలింతలకు పండ్లను పంచి పిల్లలకు పరుపులు, రుమాళ్ళు, జబ్బాలు అందించారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, ఐ.సుభాషిణి, చారుగుళ్ల ప్రసాద్, రమేష్,ఆసుపత్రి సూపరింటెండెంట్ సుభాషిణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో : భారత జాతీయ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అలీం బాబు,కర్రెద్దుల సురేష్, కే.వి ప్రసాద్,దేవరకొండ కోటేశ్వరరావు, దామర్ల శ్రీనివాసరావు,ఏర్రాకుల శ్రీనివాసరావు, వేంకట రామరాజు,శివశ్రీ లక్ష్మీ జ్యోతి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వేటపాలెం తహసీల్దారుగా కృష్ణకాంత్

విశాలాంధ్ర – వేటపాలెం : వేటపాలెం మండల తాహాసిల్దార్‌గా శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో జిల్లా కలెక్టరేట్‌లో అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా విధులు నిర్వహించి సార్వత్రిక ఎన్నికలలో భాగంగా వేటపాలెం తహసీల్దారుగా బదిలీపై వచ్చారు. మండల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

కొండుబొట్లవారిపాలెం పోషకాహార దినోత్సవం

విశాలాంధ్ర – బాపట్ల రూరల్ : కొండుబొట్లవారిపాలెం గ్రామ పరిధిలోని భరత్ నగర్ కాలనీ అంగన్వాడి కేంద్రంలో పోషకాహార దినోత్సవం నిర్వహించారు. ఈ నెల 23వ తేదీ వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. అంగన్వాడి కార్యకర్త జంగం భాగ్యలక్ష్మి గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. రక్తహీనత రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ఆహారపు అలవాట్లు గురించి భాగ్యలక్ష్మి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు వివరించారు.ఈ సందర్భంగా రకరకాల ఆకుకూరలు కూరగాయలు ఏర్పాటు చేసి పోస్టర్ లోగో అందర్నీ బాగా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో బాలింతలు గర్భిణులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాగళం సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర – చెరుకుపల్లి : ఆదివారం చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో నిర్వహిస్తున్న ప్రజాగళం సభను పార్టీ శ్రేణులు అందరూ విజయవంతం చేయాలని రేపల్లె నియోజకవర్గం పొలిటికల్ మేనేజర్ పి.కుమారస్వామి అన్నారు.శనివారం ఆయన మాట్లాడుతూ మహాకూటమి ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న తొలి సభ అయినందున్న పార్టీలోని కార్యకర్తలు నాయకులు తమ తమ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తదితర జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు.ఎంతో కాలం తర్వాత ఎన్డీఏలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ మోడీతో వేదికను పంచుకుంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం తమ మేనిఫెస్టోను తెలియజేసే అవకాశం ఉందన్నారు.తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలు నియోజకవర్గం పరిధిలో ప్రజా గళం సభకు తరలి రావాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఏనుగుల కోటేశ్వరరావు వీరంకి వెంకట శివ,ప్రసాదం వెంకటేశ్వరరావు,కరణం శ్రీనివాసరావు,దేగల సుబ్బారావు,జజ్జర శివయ్య,ఎల్లెల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం

విశాలాంధ్ర-కొమరోలు :ప్రభుత్వ వైద్యశాలలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నట్లుగా కొమరోలు ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ తెలిపారు. కొమరోలులోని ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో ఈరోజు వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డివర్ల గ్రామ సర్పంచ్ ఉమాదేవి, ఎంపీడీవో నరసింహారావు, డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున నాయుడు వైద్యాధికారి డాక్టర్ చైతన్య పాల్గొన్నారు.

గేర్అప్ సంస్థ ప్రాంగణ నియామకాల్లో 60 మంది ఎంపిక

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : హైదరాబాద్కు చెందిన ప్రభుత్వ శిక్షణ మరియు ప్రాంగణ నియామకాల సంస్థ గేర్అఫ్ టెక్ సొల్యూషన్స్ స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన ప్రాంగణ నియామకాలకు పశ్చిమ ప్రకాశం నలుమూలల నుండి భారీ స్పందన లభించిదని హాజరైన 200 మంది సైచిలుకు అభ్యర్థులలో 60 మంది వివిధ కంపెనీల కొలువులకు ఎంపికైనారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ తెలిపారు. గేర్అఫ్ టెక్ సొల్యూషన్స్ సంస్థ యం.డి బండారు బాబు అధ్వర్యంలో ఫార్మాస్యూటికల్ రంగంలో దిగ్గజ కంపెనీలైన హెటెరో, డివీస్, అరబిందో సంస్థలలో వివిధ స్థాయిలకు సంబంధించిన కొలువులకు ఎంపికలు జరిగాయి. బి.యస్.సి., యం.యస్.సి కెమిస్ట్రీ అభ్యర్థులతో పాటు బి. ఫార్మా, యం. ఫార్మా ఐటిఐ, డిప్లొమా, బి.కామ్ కంప్యూటర్ అప్లికేషన్స్ ఉత్తీర్ణులైన ఆశావహులు బయోడేటాలతో నియామకాలకు హాజరు కాగా సంస్థ హెచ్.ఆర్ బండారు పూర్ణచంద్ర, టెక్నికల్ కన్సల్టెంట్ వి. నరేంద్ర ఆధ్వర్యంలో ప్రతిభా ప్రాతిపదికన నేరుగా ముఖాముఖి పరీక్షలు నిర్వహించారు. కళాశాల శిక్షణ మరియు నియామకాల విభాగం కన్వీనర్ కె.పవన్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ మెగా ప్రాంగణ నియామకాలలో 60 మంది అభ్యర్థులు తుది స్థాయిలో ఎంపికయ్యారు. కళాశాల సిబ్బంది రసాయనిక శాస్త్ర విభాగాధిపతి పి.శ్రీధర్, ఉపన్యాసకులు కె.సాయి కుమార్ అకడమిక్ ఇన్చార్జ్ సి.ఆర్.కె ప్రసాద్, అర్థశాస్త్ర విభాగాధిపతి జి. రంగయ్య, కంప్యూటర్ సైన్సు యం.వి. రాఘవేంద్ర, హెచ్ శ్రీలక్ష్మి, ఇతర అధ్యాపకులు క్రియాశీలక నేతృత్వం వహించారు.

వైవి సుబ్బారెడ్డిని కలిసిన షంషీర్ అలీ బేగ్

విశాలాంధ్ర-మార్కాపురం : వైసిపి రాష్ట్ర అగ్ర నాయకులు, పార్లమెంటు సభ్యులు వైవి సుబ్బా రెడ్డిని శనివారం తాడేపల్లిలోని తన నివాసంలో ఆయన్ను ఏపీ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి కి షంషీర్ అలీబేగ్ శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. వైవి సుబ్బారెడ్డికి మున్సిపల్ చైర్మన్ సీహెచ్. బాలమురళీకృష్ణ, రాష్ట్ర ఎమ్ ఎస్ ఎం ఈ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా వెంకట బద్రీనాథ్, బిసి బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి ఎల్ పి యాదవ్‌లు శాలువ కప్పి బొకే అందజేసి ఘనంగా సన్మానించారు. వైసిపిలో కీలకంగా వ్యవహరిస్తున్న 'ఆ' నలుగురు గా పై నాయకులు తమదైన శైలిలో ముద్ర వేసుకున్న విషయం తెలిసిందే.

దేశాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- మేకా శ్యామ్‌ప్రసాద్

విశాలాంధ్ర – చీరాల : దేశాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని లోకికవాదం బ్రతికుండాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని మేకా శ్యామ్ ప్రసాద్ అన్నారు.శనివారం కాంగ్రెస్ పార్టీ బాపట్ల పార్లమెంట్ ఆశావాది మేక శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో కారంచేడు నుంచి చుండూరు వరకు కాంగ్రెస్ న్యాయ చైతన్య యాత్ర ర్యాలీలో భాగంగా చీరాలలోని గేటు సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మేక శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత పదేళ్లు పరిపాలించిన టీడీపీ,వైసీపీలు కేంద్రంలో ఉన్న బీజేపీ నుంచి విభజన హామీలు నెరవేర్చుకోవడంలో విఫలమయ్యారన్నారు.ప్రత్యేక హోదా అని ఎన్నికల ముందు ఉదరగొట్టి ఎన్నికల తరువాత ఆ ఊసే ఎత్తలేదన్నారు.రాష్ట్ర ప్రజలు ఇప్పటికైనా విజ్ఞతతో ఆలోచించి కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు.రాహుల్ గాంధీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే న్యాయ చైతన్య యాత్రను చేపట్టామని ప్రజలందరు దేశాభివృద్ధికి రాష్ట్రాభివృద్ధికి కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

గ్లాకోమా నివారణ కోసం అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర – రేపల్లె : గ్లోకోమా వ్యాధిపై ప్రజలు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు ఫోకస్ సైకిర్ కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అఖిల తెలిపారు.పట్టణంలో శనివారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్లాకోమా అనేది ఆప్టిక్ నరాలకి హాని కలిగించే వ్యాధి అన్నారు.ఆప్టిక్ నాడి కంటి వెనుక భాగంలో ఉండి,ఇది కంటి నుండి మెదడుకు దృశ్యమాన సంకేతాలను ప్రసారం చేయడంలో సహాయపడు తుందన్నారు.ఆప్టిక్ నరాల దెబ్బతినడం వల్ల అంధత్వం ఏర్పడుతుందన్నారు.పెద్దవారిలో అంధత్వానికి ప్రధాన కారణం గ్లాకోమా అని కూడా అంటారు.కొన్ని రకాల గ్లాకోమాలో రోగి ఎటువంటి లక్షణాలు లేకుండా గుర్తించలేనిదిగా కనిపిస్తాడన్నారు.పరిస్థితి తీవ్రమైన దశలో ఉన్నంత వరకు అది గమనించబడని స్థాయిలో ప్రభావం స్థిరంగా ఉంటుందని చెప్పారన్నారు.వ్యాధి సోకినవారు దృష్టి కోల్పోవడం, మబ్బు మబ్బుగ కనిపించడం,నిరంతర తలనొప్పి కళ్ళు ఎర్రబడటం,కడుపు నొప్పి,వికారం,వాంతులు ఉంటాయన్నారు.కంటి లోపల సజల హాస్యం యొక్క బిల్డ్-అప్,జన్యుపరమైన కారణాలు, పుట్టుకతో వచ్చే లోపాలు, మొద్దుబారిన లేదా రసాయన గాయం,తీవ్రమైన కంటి ఇన్ఫెక్షన్, కంటి లోపల రక్త నాళాలు అడ్డుపడటం వ్యాధి కారణాలన్నారు.గ్లాకోమా నివారణకు తరచుగా కంటి పరీక్షలు చేయించుకోవాల న్నారు.కార్యక్రమంలో డాక్టర్ రమేష్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా డాక్టర్ షంషీర్ అలీ బేగ్

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొ రేషన్ చైర్మన్‌గా నియమితులైన మీర్జా షంషీర్ అలీ బేగ్ శనివారం ఉదయం విజయవా డలోని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయంలో పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ చైర్మన్‌గా తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతలను అప్పజెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. గతంలో పాలక వర్గాలన్నీ మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మాత్రమే వినియోగించుకోగా నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మైనారిటీల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతూ వారికి అండగా ఉన్నారని అన్నారు.

ఎన్నికల కోడ్‌తో నిబంధనల అమలులో యంత్రాంగం

కొల్లూరు-విశాలాంధ్ర : కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో అధికారులు ఎన్నికల నిబంధనలు అమలు చేయడంలో నిమగ్నమయ్యారు. శనివారం ఎన్నికల సంఘం, పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన తరుణంలోని కొల్లూరు మండల పరిధిలో ఉన్న రాజకీయ నేతల విగ్రహాలను ఎన్నికల నిబంధనల మేరకు టార్పాలిన్‌లతో కప్పి ఉంచి నిబందనల అమలుకు శ్రీకారం చుట్టారు. మండల కేంద్రం కొల్లూరుతోపాటు, మండల పరిధిలోని గ్రామాలలో పలు రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసిన తొలగింపులు చేపట్టాలని లేని పక్షంలో తాము తొలగస్తామని ఆయా పార్టీల నాయకులుకు ఆదేశాలు జారీ చేశారు.

టీడీపీ గూటికి పాలేటి

విశాలాంధ్ర – చీరాల రూరల్ : మాజీ మంత్రి పాలేటి రామారావు మాగుంట శ్రీనివాసు లురెడ్డి,బాచిన చెంచు గరటయ్య లతో పాటుగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. చీరాలలో పోటీ చేసిన తొలి ఎన్నికలలో అనుభవజ్ఞుడైన మాజీ ముఖ్య మంత్రి కొణిజేటి రోశయ్యను ఓడించి అప్పటి తెలుగుదేశం మంత్రివర్గంలో సభ్యునిగా పనిచేశారు. ఆయన పిలుపుకు స్పందించి స్వంత బలం,బలగం పెద్ద యెత్తున ఏ కార్యక్రమాన్ని ఐనా విజయవంతం చేస్తారు. ప్రజాభిమానం మెండుగా ఉన్న పాలేటి తెలుగు దేశం పార్టీలో చేరడంతో నియోజక వర్గంలో పార్టీ బలోపేతం అవుతుంది.

సీఎం సహాయనిధి పేదలకు వరం

విశాలాంధ్ర – బల్లికురవ : అనారోగ్యంతో బాధపడుతున్న అనేక మంది నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఒక వరమ ని బల్లికురవ మండల కన్వీనర్ ముద్దపాటి చంద్రశేఖర్ రావు, జెడ్పిటిసి చింతల అంజలి శ్రీని వాస్,ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అన్నారు. శనివారం మండల పరిధిలోని కొమ్మినేనివారిపాలెం గ్రామానికి చెందిన చింతల కృష్ణవేణి రూ. 250000, తంగిరాల రమాదేవి రూ. 18000, కొనిదెన గ్రామానికి చెందిన జెండ్రజుపల్లి పెద్దమ్మ రూ. 24000, కూకట్లపల్లి గ్రామానికి చెందిన వెంపరాల సుబ్బారావు రూ. 21000, మల్లాయపాలెం లేమాటి హరిబాబు రూ. 220000, కొప్పెరపాడు బందారు శ్రీను రూ. 14,000, ముక్తేశ్వరం కుంచాల వెంకట్రావు రూ. 50,000ల సీఎం సహాయనిధి చెక్కులను బల్లికురవ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ గుడిపాడు సర్పంచ్ పసల అంజలి నాగేశ్వరరావు,మండల కోఆప్షన్ సభ్యులు షేక్ శ్రీనువలి,మంచాల శ్రీనివాస రెడ్డి,కే శంకర్ రెడ్డి,మద్దినేని అశోక్ ఉన్నారు.

రాబోయే ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలి

- సీపీఐ సీనియర్ నాయకులు టీసీఎచ్ చెన్నయ్య

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి కూటమిని, వైసీపీని ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని సీపీఐ సీనియర్ నాయకులు టిసిఎచ్ చెన్నయ్య అన్నారు. శనివారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో చెన్నయ్య మాట్లాడుతూ కేంద్రంలో గత పది సంవత్సరాల నుండి మతతత్వ బిజెపి పరిపాలిస్తున్న నేపథ్యంలో సామాన్య ప్రజానీకానికి మేలు జరగకపోగా మత విద్వేషాలను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు మేలు చేస్తూ దేశ లౌకిక వ్యవస్థకు ముప్పు తెస్తున్న పరిణా మాలలో ఎండగట్టవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం దేశంలోని ప్రజాస్వామ్యవాదులు లౌకికవాదులు ఒక కూట మిగా ఏర్పడినదన్నారు. మన రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల నుండి విధ్వంసకర పాలన అందిస్తూ అభివృద్ధి నిరోధకమైన కేంద్ర ప్రభుత్వానికి అన్ని సందర్భాలలో సహకారం అందిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మెడబలిమి వెంకటే శ్వరరావు మాట్లాడుతూ వైసీపీకి ప్రత్యామ్నాయం మేమే అంటూ టిడిపి, జనసేన రెండు పర్సంటేజ్ ఓట్లు లేని బిజెపితో జతకట్టి ఎన్నికల రంగంలో నిలుస్తున్నాయి, కాబట్టి వైసీపీ ప్రభుత్వాన్ని, టిడిపి కూటమిని ఓడించడానికి ఇండియా కూటమి లో భాగమైన కాంగ్రెస్ పార్టీ, ఉభయ కమ్యూనిస్టులు ఇంకా కొంతమంది ప్రజాస్వామ్యంలో కలిసిన కూటమితో యర్రగొండపాలెం నియోజకవర్గంలో పోటీ చేస్తుందని తెలిపారు. యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలు ఇండియా కూటమి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణారెడ్డి, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, నక్కా తిరుపతయ్య, సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండెపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-శింగరాయకొండ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కొండెపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మండ లంలోని సోమరాజుపల్లి పంచాయితీలో నూత నంగా నిర్మించిన రైతు భరోసా హెల్త్ సెంట ర్‌లను ఆయన శనివారం ప్రారంభించారు. ముందుగా గ్రామంలోకి విచ్చేయుచున్న మంత్రి ఆదిమూలపు సురేష్‌కు సర్పంచి తనయుడు మండల యువ నాయకులు వెన్నాబత్తిన కార్తిక్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల కోసం జన్మభూమి కమిటీ వద్ద పడిగాపులు కాస్తేనే పనులయ్యేవని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా పథకాలు ఇంటివద్దకే అందిస్తు న్నామని అన్నారు. అన్ని వర్గాలకు వైసీపీ ప్రభుత్వంలో న్యాయం జరిగిందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. సీఎం చేపట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సరోజనమ్మ, వెన్నా బత్తిన వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్లు, ఎంపీటీసీలు, వైస్ సర్పంచి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పొట్టిశ్రీరాములు జయంతి

విశాలాంధ్ర – బాపట్ల : ఏరువాక కేంద్రంలో పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించా రు. ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ బి.విజయాభినందన ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమా లలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించారని,అలాగే భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతులైనారన్నారు. ఈ కార్యక్రమములో ఏరువాక కేంద్ర కోఆర్డినేటర్ డాక్టర్ బాల మురళీధర్ నాయక్, ఏరువాక కేంద్ర క్రాప్ ప్రొడక్షన్ సైంటిస్ట్ డాక్టర్ జే.రాధాకృష్ణ, ఏరువాక కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల రణంలో కరణం

విశాలాంధ్ర – చీరాల రూరల్ : మబ్బు తెర వీడింది. శనివారం ఇడుపులపాయలో వైకాపా అధినేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన 175 శాసనసభ నియోజక వర్గాల అభ్యర్థుల పేర్లలో 106వ పేరుగా కరణం వెంకటేష్‌ను చీరాల నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థిగా ప్రకటించారు. దీనితో కార్య కర్తల్లో ఉత్సాహం పెల్లుబికింది. కరణం వెంక టేష్ పేరు ప్రకటన చేయగానే స్థానిక గడియార స్తంభం వద్ద బాణా సంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. నియోజకవర్గ వ్యాప్తంగా వైకాపా కార్యకర్తల్లో హర్షాతిరేకాలు వెల్లువెత్తాయి. పెద్ద సంఖ్య లో నాయకులు, కార్య కర్తలు, వెంకటేష్‌కు అభి నందనలు తెలిపా రు. ఉదయం నుండి సోషల్ మీడియాలో చీరాల ని యోజకవర్గ వైకాపా అభ్యర్థిగా ఆమంచి కృష్ణమోహన్ పేరు హల్‌చల్ చేసింది. దీనితో కార్యకర్తల్లో నెలకొన్న అయోమయం అధికారికంగా కరణం వెంకటేష్ పేరును ప్రకటించడంతో పటాపంచలయ్యింది. ఎన్నికల్లో పోటీ చేసే వైకాపా అభ్యర్థి విషయంలో స్పష్టత వచ్చింది.

బంగారురెడ్డిపాలెంలో పోషకాహార పక్షోత్సవాలు

విశాలాంధ్ర – కర్లపాలెం : మండలంలోని బంగారురెడ్డిపాలెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార పక్షోత్సవాలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఒ బి.శైలజ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలకు, బాలింత లకు రక్త పరీక్షలు నిర్వహించి ప్రతి ఒక్కరికి హెచ్‌బీ శాతం 128 ఆర్ ఉండాలని అలా ఉంటేనే ఆరోగ్యంగా ఉన్నట్లు అని రక్తం సమృద్ధిగా ఉండాలంటే సమతులాహారం తీసుకోవాలని, తీసుకునే ఆహారంలో పోషక విలువలు ఉండేలా చూసుకోవా లన్నా రు. ఎక్కువగా ఆకుకూరలు, పాలు, గుడ్లు, చిరుధా న్యాలు ఇలాంటివి ఎక్కువగా తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగమల్లేశ్వరి, ఏఎన్ఎం కే.రత్నకుమారి, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాగళం విజయవంతం చేయండి

విశాలాంధ్ర – చీరాల రూరల్ : ఆదివారం చిలకలూరిపేటలోని బొప్పూడి ఆంజనేయస్వామి గుడి హైవే దగ్గర ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలైన జనసేన, భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీల ఆధ్వర్యంలో ప్రజాగళం భారీ బహిరంగ సభకు ప్రజలందరూ తరలి రావాలని భాజపా నాయకులు కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ సభకు హాజరు అవుతున్నారని భారీ సంఖ్యలో భాజపా శ్రేణులు ఉదయం రోటరీ క్లబ్ దగ్గరికి రావాలని కోరారు. భాజపా శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని భాజపా నాయకులు అరవపల్లి కుమార్, బండారుపల్లి హేమంత్ కుమార్, వెంకట రమణరావు, మణి కుమార్ తదితరులు పిలుపునిచ్చారు.